విశాలాంధ్ర

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు జిల్లా

శుక్రవారం 29, మార్చి - 2024 4 పేజీలు

వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్న ప్రజానీకం :కావ్య క్రిష్ణారెడ్డి

విశాలాంధ్ర - కావలి : ప్రజలు వ్యవస్థలో, విధానాల్లో మార్పు కోరుకుంటున్నారని రాబోయే ఎన్నికల్లో తెలుగు దేశం పార్టీ ఘన విజయం సాధించబోతుందని తెలుగు దేశం - జనసేన - బిజెపి ఉమ్మడి అసెంబ్లీ అభ్యర్థి కావ్య క్రిష్ణారెడ్డి తెలిపారు. గురువారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కావలి నియోజకవర్గంలో ప్రజల ఆదరణ చూస్తుంటే ఈసారి టీడీపీ భారీ మెజారిటీ సాధించడం ఖాయం అనిపిస్తుందన్నారు. జగన్ పాలనలో ప్రజలు చాలా కష్టాలు పడ్డారన్నారు. మన యువత భవితకు కావలసిన నమ్మకం భరోసాని జగన్ ఈ జన్మకు ఇవ్వ లేదని అన్నారు. రాష్ట్రాన్ని జగన్ అప్పులు పాలు చేసాడని, ఒకటో తారీఖు నాటికి ఎవరికి జీతాలు అందించడం లేద న్నారు. టీడీపీ అధికారంలోకి వస్తే ఉద్యోగులందరికీ సకాలంలో వేతనాలు అందుతాయని, పింఛన్ దారులకు ప్రతి నెల ఒకటో తారీకు నాటికి పెన్షన్ అందుతుందన్నారు.. టిడిపి, బిజెపి, జనసేన చేతులు కలిపింది వ్యక్తిగత ప్రయోజనాల కోసం కాదని, దివాలా తీసిన రాష్ట్రానికి జవసత్వాలు అందించాలనే లక్ష్యంతో మూడు పార్టీలు జత కట్టాయని తెలిపారు. వైసీపీకి వ్యతిరేకంగా చేస్తున్న ఈ పోరాటంలో మనతో కలిసి వచ్చే ప్రజల గొంతుకే ప్రజాగళమని తెలిపారు.. ఈ ప్రభుత్వాన్ని తరిమికొట్టాలని, అభివృద్ధి చేసే చంద్రబాబును ముఖ్యమంత్రిగా చేసుకోవాలని కోరారు..

ఎన్నికలు సజావుగా నిర్వహణకు పోలింగ్అధికారులకు శిక్షణ

జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించడానికి పోలింగ్ అధికారులకుశిక్షణ ఇవ్వడం జరుగుతుందని జిల్లాకలెక్టర్ ఎం.హరి నారాయణన్ వెల్లడించారు. గురువారం స్థానిక నగరంలోని విఆర్ లా కాలేజీ,డీకే ప్రభుత్వమహిళ కళాశాలలో పోలింగ్ అధికారులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం మార్చి16 తేదీన ఎన్నికల నోటిఫికేషన్ ప్రకటించారన్నారు. ఎన్నికలు నిర్వహించడానికి పోలింగ్ అధికారులు సహాయ పోలింగ్ అధికారులకు మూడు విడుదలగా శిక్షణా కార్యక్రమాలను ఇవ్వడం జరుగు తుందన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహించడానికి 15వేల మంది పోలింగ్ సిబ్బందిని నియమించామన్నారు.ఎన్నికలు పరిశీలించడానికి మరో వెయ్యి మంది మైక్రోఅబ్జర్వర్లనునియమించామన్నారు.జిల్లాలోఎన్నికలునిర్వహించడానికి మొదటి విడతఈరోజు2500 మంది సిబ్బందికి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఎల్లుండి మరో 2500 మందికి శిక్షణ ఇస్తామన్నారు. పోలింగ్ సిబ్బందికి మరో రెండు విడతలు ఎన్నికలపై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు12 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్‌ను ఏర్పాటు చేశామన్నారు.మాస్టర్ ట్రైనర్ల ద్వారా నియో జకవర్గాలకు సంబంధించి

2

తాగు,సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం

ఉదయగిరి అభివృద్ధి మా బాధ్యత
జగన్ సభలకు వస్తున్న ఆదరణతో ప్రతిపక్షాల వెన్నులో వణుకు
వైఎస్సార్సీపీకి ద్రోహం చేసిన వారిని తరిమికొట్టండి
నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి

విశాలాంధ్ర-ఉదయగిరి : ఉదయగిరి నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని, తాగు నీరు, సాగునీటి సమస్యలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో శాశ్వత పరిష్కారం చూపించి ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని రాజ్యసభ సభ్యులు, నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి శ్రీ విజయసాయి రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం స్థానిక నియోజకవర్గం లోని సీతారాంపురం మండల కేంద్రంలో నిర్వహించిన రోడ్ షో అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాటాడుతూ జగన్మోహన్ ప్రభుత్వంలో మండలంలో పొలంగారిపల్లి నుంచి గంధంవారిపల్లి వరకు 9 కిలోమీటర్లు, బెడుసుపల్లి నుంచి క్రిష్ణంపల్లె వరకు 10 కిలోమీటర్ల రోడ్డు నిర్మించారని గుర్తుచేశారు. సాగునీటి సరఫరాకు, రైతు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చి సోమశిల ప్రాజక్టు పనులు త్వరలోనే పూర్తి చేస్తామని అన్నారు. వెలుగొండ ప్రాజక్టు నుండి నీరు తెప్పిస్తూ మరోవైపు సోమశిల నుండి వచ్చే నీరు చెరువుల్లో నింపి ఈ ప్రాంతానికి సస్యశ్యామలం చేస్తామన్నారు. తాగునీటికి సమస్యకు శాశ్వత పరిష్కారం అందిస్తామని అన్నారు. సీతారాంపురంలో చెరువులన్నింటికీ తెలుగుగంగ, సోమశిల నీటితో ప్రతి ఆరు నెలలకు నింపుతాం. దీంతో సాగునీటికి శాశ్వత పరిష్కారం దొరుకుతుంది. వైసీపీని అమితంగా ఆదరించే నెల్లూరు ప్రజలు రాష్ట్ర భవిష్యత్ ని, రాష్ట్ర ప్రజల భవిష్యత్ ని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషించారని, రానున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీకి అఖండ మెజారిటీతో గెలిపించి జగన్మోహన్ రెడ్డిని మరోమారు ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. నెల్లూరు ప్రజలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానన్నారు. అలాగే పార్టీ ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి, తాను ఈ ప్రాంత అభివృద్ధి, ఇక్కడి ప్రజల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పని చేస్తామని హామీ ఇచ్చారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున 6 సంవత్సరాలు రాజ్యసభ సభ్యుడిగా హెూదా అనుభవించి, పార్టీకి వెన్నుపోటు పొడిచి పరాయి పంచన చేరిన పిరాయింపుదారులకు ప్రజలు ఎట్టిపరిస్థితుల్లోనూ ప్రోత్సహించ వద్దని, అటువంటి వారికి ఎన్నికల్లో తగిన బుద్ధి చెప్పాలని కోరారు. చంద్రబాబు నాయుడు 14 సంవత్సరాల పరిపాలనలో రాష్ట్రంలో కరువు కాటకాలు తాండవించాయని, ప్రజలు నికృష్ట పాలనను చూసారని అది ప్రజలెవ్వరూ మర్చిపోకూడదని హితవు పలికారు. 2019 ఎన్నికల్లో చంద్రబాబు పార్టీ రాష్ట్ర ప్రజలు బుద్ధి చెప్పారన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ రాష్ట్రానికి తీరని ద్రోహం చేశారని గుర్తుచేశారు. దీంతో సుదీర్ఘ పాదయాత్ర చేసి, ప్రజల

2

రైతులకు న్యాయం జరిగేలా చర్యలు :సిపిఐ

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రైతులను నష్ట పోయేలా మిల్లర్లు ఇతర రాష్ట్రాల వ్యాపారులను అడ్డుకుంటున్నారు. అని సిపిఐ జిల్లా కార్యదర్శి దామా వెంకయ్య అన్నారు. గురువారం నెల్లూరులోని సంతపేటలో సిపిఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో రైతు సంఘం నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత రబి సీజన్లో దిగుబడి అవుతున్న ధాన్యానికి రైతులకు మంచి ధర లభిస్తుంది. పుట్టి దాన్యం రూ.24 వేలకు ఇతర రాష్ట్రాల వ్యాపారస్తులు రైతుల నుండినేరుగా కొనుగోలు చేస్తునారన్నారు.మన జిల్లాలో మిల్లర్లు సిండికేట్ నేరుగా మేమే దాన్యం సరఫరాచేస్తామని మీరు రావద్దని వ్యాపారులను బెదిరించడం జరిగిందన్నారు. దీనితో వారు రావడం నిలిపివేశారు. ఉన్నపలంగా 24 వేల పుట్టి ధాన్యం 18నుండి16వేలరూపాయలకు పడిపోయిందన్నారు. కష్టపడి పంటలు పండించిన రైతాంగానికి బహిరంగ మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.దళారులు మిల్లర్లు వలన రైతుల పంటకు ధర తగ్గిపోయింది. రైతులు లాభపడేలా అధికారుల చర్యలు తీసుకోవాలని సిపిఐ, రైతు సంఘంప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు.రైతుసంఘం జిల్లాఅధ్యక్షులు షాన్వాజ్, మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో ప్రత్యేకమైన పరిస్థితి ఉందని, ఇతర జిల్లాల కంటే ఇక్కడ పంటలు ఆలస్యంగా వేయడం జరుగుతుందని దీంతో రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని అన్నారు అదేవిధంగా గత తుఫాను సందర్భంగానష్టపోయిన రైతాంగానికిఅందవలసిన పరిహారాలు ఇప్పటికీ అందలేదని వాస్తవంగా నష్టపోయిన రైతులకుకాక అధికార పార్టీ నాయకులు ఎవరికి చెప్తే వారికి ఇవ్వడం జరిగిందని ఈ విషయం మీదకూడా జిల్లాఅధికారయంత్రాంగం జాయింట్ కలెక్టర ప్రత్యేకంగావిచారణి రైతులందరికీ న్యాయంచేయాలన్నారు.

అభివృద్ధి ప్రదాత ఆదాలకు మద్దతు ఇవ్వండి

ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల తనయ హిమబిందు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గాన్ని అన్నివిధాలా అభివృద్ధిచేసి ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచిపోవాలన్నా తనతండ్రి నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి ప్రతిఒక్కరువారిసంపూర్ణ మద్దతు ఇవ్వాలని ఆదాల హిమబిందు ప్రజలను కోరారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దతుగా ఆమె గురువారం నియోజకవర్గంలోని 41వ మున్సిపల్ కార్పొరేషన్ డివిజన్లో స్థానిక కార్పొరేటర్ కువ్వాకొల్లు విజయలక్ష్మితో కలిసి ఇంటింటా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు. తొలిసారిగా డివిజన్లో ప్రచారానికి విచ్చేసిన ఆదాల హిమబిందురెడ్డికి స్థానిక డివిజన్ వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు భారీ స్వాగతం అందించారు. డివిజన్ లోని పలు ప్రాంతాల్లో ఆమె విస్తృతంగా ఇంటింటా ఎన్నికల ప్రచారాన్ని చేపట్టారు. రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మద్దత్తుగా ఎన్నికల ప్రచారం చేస్తున్న ఆదాల హిమబిందుకు ఎన్నికల ప్రచారం చేపడుతున్న కొత్త, పాత అన్న తేడా లేకుండా అన్ని వర్గాల ప్రజలతో మమేకమవుతూ రానున్న ఎన్నికల్లో అభివృద్ధే ఆశయంగా వైసీపీ తరపున పోటీ చేస్తున్న తన తండ్రి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డిని, నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న విజయ సాయి రెడ్డిని ప్రజలు ఆదరించి మంచి మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ఎన్నికల ప్రచారంలో కోరారు. ఈ కార్యక్రమంలో విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి, 41వ డివిజన్ ఇంచార్జ్ కువ్వాకొల్లు బాబ్జి యాదవ్, డివిజన్ నాయకులు వేలూరు గోపి, ప్రసాద్, శీను, ఏడు కొండలు, రాజా, మణికంఠ, అరుణమ్మ, మల్లిశ్రీనివాస్, ప్రసాద్, కొండమ్మ,సావిత్రమ్మ, మహేష్,సతీష్, కిషోర్, వైసీపీకార్యకర్తలు,మహిళలు, అభిమానులు పాల్గొన్నారు.

నారాయణను విమర్శించే స్థాయి పర్వతనేనికి లేదు -టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : 14వ డివిజన్లో తెలుగుదేశం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి నారాయణకుమద్దతుగా ఇంటింటి ప్రచారాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా కోటంరెడ్డి మాటాడుతూ నిస్వార్థ సేవకుడు పొంగూరు నారాయణ.ఆయన నెల్లూరుకు చేసిన అభివృద్ధి ఆయనను గెలిపిస్తుందన్నారు. కొంతమంది పసలేని ఆరోపణలతో నారాయణను విమర్శించడాన్ని చూస్తే ఆకాశం మీద ఉమ్మి వేసిన చందంగా ఉందని ఎద్దేవా చేశారు.చదువు విలువ తెలిసిన ఎమ్మెల్సీ పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి.మాజీ మంత్రి నారాయణ గురించి విమర్శలు చేయడం ఆశ్చర్యం కలిగిస్తుంది.

నారాయణకుసొంత విద్యాసంస్థలు ఉన్నప్పటికీ.అది ఏమైపోతాయని పట్టించుకోకుండానారాయణ మంత్రిగా ఉన్నప్పుడు నెల్లూరు మున్సిపల్ పాఠశాలలను కార్పొరేట్ స్కూళ్లకుదీటుగానడిపినవ్యక్తి నారాయణప్రభుత్వ పాఠశాలకు బల్లలు,కంప్యూటర్లు,మౌలిక వస్తువులను కల్పించిన వ్యక్తి నారాయణ.అక్కడ చదివిన విద్యార్థులు ఇప్పుడు విదేశాల్లో స్థిరపడి ఉద్యోగాలు చేస్తున్నారు ఐఐటీల్లో రాణిస్తున్నారు.వీటన్నిటిని మరిచిపోయావా? మర్చిపోవడం అలవాటు చేసుకున్నావా?చంద్రశేఖర్ రెడ్డి. వైసిపి ప్రభుత్వం పాఠశాలలు మూసేయించి విద్యార్థులను అనాథలను చేసినప్పుడునీనోరు ఏమైంది చంద్రశేఖర్ రెడ్డి ఎందుకు ప్రశ్నించలేదు ప్రభుత్వాన్ని.. నెల్లూరు సిటీలో నారాయణ చేయని పని అంటూ ఏదీ లేదు.కబ్జాకి గురవుతున్న కోట్ల రూపాయల స్థలాలను కాపాడి. వాటిని పార్కులుగా అభివృద్ధి చేసిన ఘనత నారాయణది.ఈరోజు ప్రజలు పనులు ముగించుకుని పార్కుల్లో సేద తీరుతున్నారు.ఇదంతా నారాయణ చేసిన అభివృద్ధకాదాఅనిఅడుగుతున్నాను.చంద్రశేఖర్ రెడ్డి కి నారాయణ చేసిన అభివృద్ధి గురించి తెలుసు, కానీ వైసీపీ వాళ్ళిచ్చిన స్క్రిప్ట్ చదివాడా లేక ఓడిపోతామనే అభద్రతాభావంతో మాట్లాడాడా అర్థం కావడంలేదు.నారాయణ చేసిన అభివృద్ధి గురించి అతనికి పూర్తిగా తెలిసినట్టు లేదు. ప్రచారంలో భాగంగా నెల్లూరు జిల్లా 14వ వార్డు.ఎసి నగర్ లోని పలు ప్రాంతాల్లో పర్యటిస్తూ టీడీపీ నేత, మాజీ నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి మాజీ మంత్రి నారాయణ చేసిన అభివృద్ధిని గుర్తు చేస్తూ వచ్చే ఎన్నికల్లో టిడిపిని అఖండ మెజారిటీతో గెలిపించాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ ఉచ్చి భువనేశ్వరి ప్రసాద్, డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు పసుపులేటి మల్లికార్జున, యెస్ కె సుభాన్ బాషా, ఉపాధ్యక్షుడు ఎల్లమందరెడ్డి, శేషయ్య నాయుడు, జలదంకి రమేష్, సుగుణమ్మ, గౌసియా, బూత్ కన్వీనర్లు, బి ఎల్ ఏ లు, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికలు సజావుగా నిర్వహణకు పోలింగ్‌అధికారులకు శిక్షణ

(మొదటి పేజీ తరువాయి)

పోలింగ్ అధికారులకు సహాయ పోలింగ్‌అధికారులకుశిక్షణఇవ్వడం జరుగుతుందన్నారు. శిక్షణా కార్యక్రమాన్ని పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు సద్వినియోగం చేసుకొని చక్కగా ఎన్నికలు నిర్వహించాలని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో నెల్లూరు నగర పాలక సంస్థ కమిషనర్ వికాస్ మర్మత్ ,రెవిన్యూ డివిజనల్ అధికారి మలోల,పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలకు శాశ్వత పరిష్కారం

(మొదటి పేజీ తరువాయి)

కష్టాలు స్వయంగా తెలుసుకొని ప్రజల ఆశీర్వాదంతో 2019 మే 30 న పాలనా పగ్గాలు చేపట్టిన నాటి నుంచి జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ రాజ్యం అభివృద్ధి పాలన అందించారని అన్నారు. అప్పుడు వేసిన పునాదులే ప్రస్తుత కురుక్షేత్రంలో జగన్మోహన్ రెడ్డిని విజయపథంలో నడిపిస్తున్నాయని అన్నారు.సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా నెల్లూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో సీతారామపురం(ఎస్.ఆర్ పురం) మండలం ఎల్.వీ.ఆర్ కాలేజ్ నుండి బస్టాండ్ సెంటర్ వరకు జరిగిన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ,బహిరంగ సభలో సీతారాంపురం జడ్పిటిసి చెరుకుపల్లి రమణారెడ్డి సీతారాంపురం ఎంపీపీ చింతం రెడ్డి పద్మావతి ,చింతం రెడ్డి సుబ్బారెడ్డి, దుగ్గిరెడ్డి గురవారెడ్డి, అల్లూరు రాజు,కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

కాకాణి కుమార్తె పూజితవిస్తృత ప్రచారం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : పొదలకూరు పట్టణంలో రాష్ట్ర వ్యవసాయ సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కుమార్తె కాకాని పూజిత గురువారం విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. స్థానిక బాలాజీ నగర్‌లో ఆమె ఇంటింటికి వెళ్లి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను స్థానికులకు వివరించారు. రాజకీయాలకతీతంగా గత ఐదేళ్లుగా అమలు జరిగిన సంక్షేమాలు ప్రతి కుటుంబానికి కలిగిన లబ్ధిని ఆమె తెలియజేశారు. నిరంతరం సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా నిలిచి మరోసారి దీవించాలని విజ్ఞప్తి చేశారు.

బృందావనంలో పసుపులేటి బృందం ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మేజర్ పంచాయతీలోని బృందావనం చెంచులక్ష్మి పురం గ్రామాలలో స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ తరపున ఆయన సోదరుడు పసుపులేటి వెంకటేశ్వర్లు పి ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులతో కలిసి గురువారం ఇంటింటా ప్రచారం నిర్వహించారు కావలి నియోజకవర్గం లో కరోనా సమయం నుండి ఇప్పటివరకు కోట్లాది రూపాయలు సొంత నిధులు ప్రజల కోసం ఖర్చు చేసిన వ్యక్తి పసుపులేటి సుధాకర్ అని అలాంటి వ్యక్తికి అధికారం కట్టబెడితే మరెన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపడతారన్నారు ఇప్పటికే విద్య వైద్యం ఆధ్యాత్మిక రంగాలకు సంబంధించి కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేశారు అన్నారు బీసీ స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తున్న పసులేటి సుధాకర్ ను ఆదరించాలని కోరారు

ఆర్‌పిఐ పార్టీ నెల్లూరు ఎంపీ అభ్యర్థిగా ఎస్ కే మాబు

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా పార్టీ అధిష్టానం నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా ఎన్నికల్లో పోటీ చేయుచున్నారని ఒక ప్రకటనలో తెలిపారు ఈ సందర్భంగా నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి .ఎస్ కే. మాబు మాట్లాడుతూ రెండోసారి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసే అవకాశంకల్పించినపార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు ఆర్ పి ఐ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి అయిన నన్ను ఎంపీ గెలిపించాలని నెల్లూరు పార్లమెంట్ ఓటర్లను ఆయన అభ్యర్థించారు

మండల నాయకులతో సమావేశమైన బుర్రా

విశాలాంధ్ర-లింగసముద్రం : స్థానిక వైసీపీ కార్యాలయంలో మండల నాయకులు కార్యకర్తలతో వైసిపి కందుకూరు అసెంబ్లీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ గురువారం సమావేశం నిర్వహించారు సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండల పరిధిలో ప్రతి గ్రామంలో ముఖ్యమంత్రి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలు గురించి కలిగిన ప్రయోజనాల గురించి వివరించాలన్నారు. అనంతరం సుదీర్ఘంగా చర్చించి మండలంలో వైసీపీకి భారీ మెజార్టీ అందించే లక్ష్యంగా పక్కా ప్రణాళికలు సిద్ధం చేశారు.

నేడు వింజమూరు లో జరిగే ప్రజాగళంను విజయవంతం చేయండి

విశాలాంధ్ర-జలదంకి :నేడు వింజమూరు లో జరిగే ప్రజాగళం బహిరంగ సభను విజయవంతం చేయాలని జలదంకి మండలం టిడిపి అధ్యక్షులు పులిగుంట మధుమోహన్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. వింజమూరు ఆర్టీసీ బస్టాండ్ సెంటర్ కూడలి లో జరిగే సభకు ముఖ్య అతిథిగా టిడిపి జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పాల్గొంటారన్నారు. ఈ కార్యక్రమానికి జలదంకి మండలంలోని బిజెపి, టిడిపి, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ,అభిమానులు, నందమూరి, పవన్ కళ్యాణ్ ల అభిమానులు పాల్గొన్నారు.

పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి జన్మనక్షత్రం స్వాతి నక్షత్ర వేడుకలు

విశాలాంధ్ర - రాపూరు : మండలంలోని ప్రముఖ పుణ్యక్షేత్ర మైన పెంచలకోన క్షేత్రం, పెనుశిల లక్ష్మీ నరసింహ స్వామి దేవస్థానంలో గురువారం శ్రీవారి జన్మ నక్షత్రం స్వాతి నక్షత్రం సందర్భంగా ఉదయం గం.4 మూలమూర్తికి అభిషేకం,చందనాలంకారం , ప్రత్యేక పుష్పాలంకరణ,విశేష నృసింహహోమం, కళ్యాణోత్సవం, సాయంత్రం ఆస్థాన బంగారు గరుడ సేవ,ప్రధానఅర్చకులు, వేద పండితుల మంత్రోచ్ఛారణలతో ఉప కమిషనర్,కార్యనిర్వహణ అధికారి కెవి సాగర్ బాబు ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత వైభవంగా నిర్వహించారు.

ఓటర్లను ఆకట్టుకుంటున్న శృతి రెడ్డి ఎన్నికల ప్రచారం

విశాలాంధ్ర -మనుబోలు : మండల కేంద్రమైన మనుబోలు వినాయకుడి గుడి తూర్పు వీధిలో గురువారం సోమిరెడ్డి కోడలు శృతి రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెని నిర్వహిస్తున్న ప్రచారం ఓటర్లను ఆకట్టుకుంటుంది. గత ఎన్నికల్లో కూడా తాను మామయ్య గెలుపుకు ఎన్నికల ప్రచారం నిర్వహించామని, కానీ మామగారు ఓటమి పాలు అయ్యారని ఈసారి కచ్చితంగా మావయ్యను గెలిపించేందుకు రాత్రి పగలు ప్రచారం నిర్వహిస్తున్నామని ఓటర్లను అభ్యర్థిస్తున్నారు. ప్రతి ఓటర్ నుండి ఆమె మాటలకు విశేష స్పందన లభిస్తుంది. ఈ సందర్భంగా శృతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ మావయ్య గెలుపు లక్ష్యంగా సర్వేపల్లి లో టిడిపి జెండా ఎగరడమే ధ్యేయంగా ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నామన్నారు. ప్రతి ఓటరు మామయ్యకు సంపూర్ణ మద్దతు తెలుపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ నాయకులు పచ్చిపాల రామిరెడ్డి, రమేష్ రెడ్డి ,దండు శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆమెకు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో గాలి రామకృష్ణారెడ్డి, మధు నాయుడు, పొన్నూరు రామకృష్ణయ్య,చల్ల గిరి ప్రసాద్, శివుడు రాజా,సాని వెంకట రమణయ్య, పచ్చిపాల యువత తదితరులు పాల్గొన్నారు.

ప్రసన్నవెంకటేశ్వరస్వామివారి బ్రహ్మోత్సవాలలో భారీ రాబడి

విశాలాంధ్ర-బిట్రగుంట: బోగోలు మండలం కొండబిట్రగుంటలో ఈనెల 19 నుండి 25వరకు నిర్వహించిన శ్రీ ప్రసన్న వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలలో స్వామివారికిభారీ రాబడిలభించినట్లు ఇఒ రాధాకృష్ణ తెలిపాడు 2024మార్చినెలలోజరిగిన బ్రహ్మోత్సవములు ఏడురోజులకు స్వామి,అమ్మ వార్ల హుండీ లెక్కించగా 16,39,801ఆదాయం వచ్చినదని గత సంవత్సరం బ్రహ్మోత్సవములలో 30 రోజులకు గాను 17,93,511 వచ్చిందన్నారు పైకార్యక్రమంలో కార్యనిర్వాహణాధికారి రాధా కృష్ణ, విడవలూరు గ్రూప్ టెంపుల్ ఈవో యానాదయ్య, కోవూరు గ్రూప్ టెంపుల్స్ ఈవో కృష్ణ ప్రసాద్, నవాబ్ పేట గ్రూప్ టెంపుల్స్ ఈవో శ్రీనివాసులు, గ్రామస్తులు రచూరి పాపయ్య, ఒట్టూరు మాల్యాద్రి...బిట్రగుంట పోలీస్‌స్టేషన్ ఎయస్ఐ సిబ్బంది దేవస్థానం సిబ్బంది, విశ్రాంతబ్యాంక్ ఉద్యోగులుతదితరులు పాల్గొన్నారు.

ప్రముఖ కాంగ్రెస్ వాది విడుపులపాటి మృతి తీరనిలోటు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్ : ప్రముఖ కాంగ్రెస్ వాది, మెడికల్ అసోసియేషన్ అధ్యక్షుడు, వాసవి నగర్ ప్రెసిడెంట్ విడుపులపాటి రంగారావు మృతి వైయస్సార్ కాంగ్రెసు పార్టీ కి తీరని లోటని వైయస్సార్ కాంగ్రెసు పార్టీ అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ అన్నారు. కందుకూరు పట్టణ ప్రముఖులు ఆర్యవైశ్య సీనియర్ నాయకులు రంగారావు అనారోగ్యం కారణంగా చికిత్స పొందుతూ మరణించారు స్థానిక వాసవి నగర్ రంగారావు పార్థీవ దేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. గురువారం ఉదయం కందుకూరు వాసవి నగర్ లో రంగారావు పార్థీవ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం తెలిపారు. పెద్ద దిక్కును కోల్పోయిన కుటుంబ సభ్యులను ఓదార్చారు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.బుర్రా మధుసూదన్ యాదవ్ తోపాటు సచివాలయం కన్వీనర్ కందగడ్ల వెంకటేశ్వర్లు, పట్టణ అధ్యక్షుడు షేక్ రఫీ, సీనియర్ నాయకులు మురారిశెట్టి శ్రీకాంత్, రేణమాల అయ్యన్న, షేక్ రహీం తదితరులు ఉన్నారు.

విశ్వనాథరావు పేటపంచాయతీలో టీడీపీ ఇంటింటా ప్రచారం

విశాలాంధ్ర-బిట్రగుంట : బోగోలు మండ లంవిశ్వనాథ రావుపేట మేజరుపంచాయితీలో టీడీపీ మండల కన్వీనర్ మాలపాటి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో గురువారం ఇంటింటికి తిరుగుతూ కావలినియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎంఎల్ఎ అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డిని ఎంపీఅభ్యర్థి వేమిరెడ్డిప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని,సైకిల్ గుర్తుకు ఓటేసి చంద్రబాబునాయుడునిముఖ్య మంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపిమండల కన్వీనర్ నూకసాని శ్రీనివాసులు తెలుగుదేశంపార్టీ మండలప్రధాన కార్యదర్శి లేలపల్లి సుధీర్ బాబు తిరుపతి రెడ్డి శివ కోటయ్య చెన్నకేశవులు తెలుగుదేశం ముస్లిం మైనార్టీ అహమద్ భాష జానకి రామయ్య బిజెపి బాలు పద్మమ్మ మల్లిక మనోహర్ అమర్ ముస్లిం సోదరులు జనసేనకార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అందరికి అందుబాటులో ఉండే బుర్రా మధుసూదన్ యాదవ్ ను గెలిపించండి....బుర్రా వెంకట సాయి

విశాలాంధ్ర-లింగసముద్రం: కందుకూరు నియోజకవర్గ వైసిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్‌ను గెలిపించండి అందరికి అందుబాటులో ఉండి జగనన్న తోడుగా ప్రజా రంజక పాలన అందిస్తారు అని యువ నాయకుడు బుర్రా వెంకట సాయి తెలిపారు. లింగ సముద్రం మండలం పరిధిలోని మాలకొండరాయుని పాలెం లో ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రచారం నిర్వహించారు.ఈకార్యక్రమంలో వైయస్సార్ సిపి పార్టీ మండల అధ్యక్షుడు పి. తిరుపతి రెడ్డి,యంపిపి పెన్నా కృష్ణయ్య, గు సర్పంచి ఎంధోటి మాల్యాద్రి, వైయస్సార్ సిపి నేతలు రాచగర్ల మాలకొండయ్య, వంకాయలపాటి శ్రీను, పోతులూరయ్య,వంటేరు రామకృష్ణ,వంకా బ్రహ్మయ్య, పులిబోయిన మాలి, వంటేరు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

మా కుటుంబాలు వైసీపీలో చేరలేదు

విశాలాంధ్ర- లింగ సముద్రం: మండల పరిధిలోని అన్నే బోయినపల్లి గ్రామంలో జరిగిన వైఎస్ఆర్సిపి అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కుటుంబాలు వైఎస్ఆర్సిపి లో చేరినట్లుగా వాళ్ల ప్రింట్ మీడియాలో రావడం జరిగింది. ఈ వార్తను మేము తీవ్రంగా ఖండిస్తున్న మనీ గ్రామంలో టిడిపి కుటుంబాలు విలేకరుల సమావేశంలో స్పష్టంగా పేర్కొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాళ్లలో ఎవరు కూడా తెలుగుదేశం పార్టీకి సంబంధించిన వాళ్ళు ఎవరూ లేరు వాళ్ళందరూ కూడా వైసిపి సంబంధించిన వాళ్లే అని, మండల పార్టీ అధ్యక్షులు వేముల గోపాల్ రావు, గ్రామ పార్టీ అధ్యక్షుడు కామినేని ప్రసాదు , మాజీ సర్పంచి బండ్లమూడి రామయ్య, ఎంతోటి ప్రసాద్, బాసం ప్రసాద్, పాలంకి వెంకటేశ్వర్లు, కొనికి బాలకృష్ణ, బింగి వెంకట్రావు, బాసం హరిబాబు, తోకల కొండయ్య, తోకల రఘురామయ్య, బండ్లమూడి శ్రీను, ఈ విషయాన్ని తీవ్రంగా ఖండించారు.

ఇంటూరికి మాచవరం గ్రామ తెలుగు యువత మద్దతు

విశాలాంధ్ర-కందుకూరు రూరల్: కందుకూరు నియోజకవర్గ టీడీపీ-జనసేన-బిజెపి కూటమి అభ్యర్థి ఇంటూరి నాగేశ్వరరావుని ని ఆయన కార్యాలయంలో గురువారం మర్యాద పూర్వకంగా కలిసి మద్దతు తెలిపారు. కందుకూరు మండలం మాచ వరం గ్రామం తెలుగు యువత.కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు చిరంజీవి రెడ్డి, సుబ్బారెడ్డి, నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షుడు పొడపాటి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి చేస్తున్న అక్రమాలను గుర్తించండి

విశాలాంధ్ర- ముత్తుకూరు : మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి నియోజకవర్గంలో చేస్తున్న అక్రమ దందాలను ప్రతి ఒక్కరు గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని టిడిపి సర్వేపల్లి అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలంలోని పొట్టెంపాడు లో గురువారం సర్వేపల్లి సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో కలిసి ప్రచార నిర్వహించారు. ఇంటింటికి వెళ్లావ్ ఇప్పటికే తాను సర్వేపల్లి నియోజకవర్గంలో నాలుగు పర్యాయాలు ఓడిపోవడం జరిగిందన్నారు. మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి కృష్ణపట్నం కంటైనర్ టెర్మినల్ చెన్నైకి తరలిపోయే విధంగా చేసి రాష్ట్ర ఖజానాకు గండి కొట్టారన్నారు. మంత్రి కమిషన్లు ఇవ్వలేకనే తిరుసల్ వెళ్లిపోయిందని ఆయన దుయ్యబట్టారు. అలాగే అక్కడ మైనింగ్ చేసి సుమారు 3000 కోట్ల రూపాయలు అక్రమ ఆర్జన చేయడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో సర్వేపల్లి తనను ఓట్లు వేసి గెలిపించాలని ఆయన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్ష కార్యదర్శులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, మల్లికార్జున యాదవ్, సర్పంచ్ పార్లపల్లి శ్రీనివాసులు రెడ్డి , నాయకులు హరి, విజయులు రెడ్డి, ఏకొల్లు కోదాడ రామయ్య, ముని రెడ్డి, అక్కయ్య ఏడుకొండలు, అలిముత్తు, తదితరులు పాల్గొన్నారు.

పెద్ద చెరువు తూము ఎత్తి వేయడంతో వృధా అవుతున్న నీరు

విశాలాంధ్ర - రాపూరు : రాపూరు లోని పెద్దచెరువు తూము ఎక్కువగా ఎత్తి వేయడం ద్వారా అందులో వున్నా నీరు వృధాగ నీరంతయు బీడుగా వున్నా మాగానులంతయు నీటితో నిండి పొర్లి మద్దెలమడుగు ఎటిలో వృధాగ కలసిపోతున్నాయి. యిలా మూడు రోజులనుంచి వెళుతున్నాయని రైతులు తెలియజేసారు ఇలా వృధాగా నీరు వెళుతుంటే చెరువు లో నీరుండవన ఖాళీ ఐతే రాపూరు లో బోర్లు భావులు అడుగంటి పోతా యని, త్రాగు నీరు లేక ప్రజలు పశు వులు ఇబ్బంది పడుతారన్నారు. సంబంధిత అధికా రులు పరిశీలించి నీరు పోకుండా తూములను బిగించి తాగునీటి ఇబ్బందులు లే కుండా చూడాలన్నారు.

సీఎం జగన్‌కు అండగా నిలవాలి : విజయ్ సాయి రెడ్డి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు పార్లమెంటు వైఎస్ఆర్ సిపి అభ్యర్థివిజయసాయిరెడ్డి,ఉదయగిరి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డితో కలసి సీతారామపురం మండలం బస్టాండ్ సెంటర్‌లో జరిగిన బహిరంగ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయసాయిరెడ్డిమాట్లాడుతూఉదయగిరిఅభివృద్ధిమాబాధ్యత.ఈ ప్రాంతంలో సాగునీరు, త్రాగునీరు సమస్యలకు త్వరలోనే శాశ్వత పరిష్కారం చూపిస్తాం. సిద్ధం సభలకు ప్రజలనుంచివస్తున్నఆదరణచూసి ప్రతిపక్షాలువణికి పోతున్నాయి వైఎస్సార్సీపీని అమితంగా ఆదరించే సీతారాంపురం మండల ప్రజలు రానున్న ఎన్నికల్లోమీఓటుతోఎంపీగా నన్ను, ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్రెడ్డిని అశీర్వదిస్తారని కోరుతున్నాను.

మసీదుల వద్ద ప్రత్యేక పారిశుద్ధ్య పనులు-ఆరోగ్య శాఖాధికారి

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : రంజాన్ పండుగనేపథ్యంలోనెలరోజులపాటు జరగనున్న ఉపవాస దీక్షలకు మసీదుల వద్ద అవసరమైన పారిశుద్ధ్య నిర్వహణ పనులను ప్రత్యేకంగా నిర్వహిస్తున్నామని ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకట రమణ తెలిపారు. స్థానిక చిన్న బజార్, కోటమిట్ట ప్రాంతాల్లోని మసీదుల వద్ద జరుగుతున్న పారిశుద్ధ్య నిర్వహణ పనులను డాక్టర్ గురువారం పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని మసీదుల ప్రాంగణాలను పరిశుభ్రంగా ఉంచి, స్థానికంగా బ్లీచింగ్, సున్నం చల్లే పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. పందులు,వీధి కుక్కలు నియంత్రణకై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.దోమలనిర్మూలనకైఫాగింగ్, మందుపిచికారి క్రమం తప్పకుండా చేయిస్తున్నామని డాక్టర్ వెంకట రమణ వెల్లడించారు. పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెంచుకుని,నిషేధితప్లాస్టిక్ ఉత్పత్తుల వాడకాన్ని ప్రజలంతా తగ్గించు కోవాలని సూచించారు.నిషేధిత ప్లాస్టిక్, విక్రయాలు జరిపితే దుకాణాలను శాశ్వతంగా సీజ్చేస్తామని హెచ్చరించారు. నిషేధిత ప్లాస్టిక్ ఉత్పత్తుల తయారీ, రవాణా, నిల్వ, విక్రయం, కొనుగోలు చట్ట వ్యతిరేకమైన చర్యలని ప్రజలంతాఅవగాహనపెంచుకుని, బాధ్యతగా ప్రవర్తించాలని సూచించారు. నిషేధిత ఉత్పత్తులపై తమకు సమాచారం అందిస్తే తగిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ హెల్త్ఆఫీసర్ తెలియజేసారు.

ఆదాలతో మేకపాటి విక్రమ్ రెడ్డి భేటీ

విశాలాంధ్రబ్యూరో నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుండి వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న ఆదాల ప్రభాకర్ రెడ్డితో ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డి నెల్లూరు వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డిని కలసి రాజకీయ పరిస్థితులపై, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేపడుతున్న మేమంతా సిద్ధం కార్యక్రమానికి సంబంధించిన పలుఅంశాలపైన చర్చించారు. ఈ భేటీ లో వైసీపీ యువ నాయకులు డాక్టర్ పెళ్లకూరు కిరణ్ కుమార్ రెడ్డి మర్రిపాడు జెడ్పిటిసి సభ్యులు మల్లు సుధాకర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

వీవీప్యాట్‌లో ఓటును 7 సెకన్లు చూసే అవకాశం

విశాలాంధ్ర- కొండాపురం : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై రాజకీయ పార్టీలు, ఓటర్లు గతంలో అనేక అనుమానాలు వ్యక్తపరచారు. వీటన్నిటికి చెక్ పెడుతూ ఎన్నికల సంఘం ఓటర్ వెరిఫబుల్ పేపర్ ఆడిట్ ట్రైల్ -వీవీప్యాట్ తీసుకువచ్చింది. గతంలో ఓటరుకు బ్యాలెట్ పత్రం ఇచ్చేవారు. ఓటరు నచ్చిన అభ్యర్థి గుర్తుపై స్వస్తిక్ ముద్ర వేసేవారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు వచ్చాక నచ్చిన అభ్యర్థికి ఎదురుగా మీట నొక్కగానే ఓటు నమోదయ్యేది. మన ఓటు సరిగా పడిందో లేదో చూసుకోవడానికి అవకాశం ఉండేది కాదు. ప్రస్తుతం బ్యాలెట్ యూనిట్ పక్కన ఉండే వీవీప్యాట్ ద్వారా మనం వేసిన గుర్తుకే ఓటు పడిందో లేదో నిర్ధారించుకోవచ్చు. 7 సెకన్లు వరకు మాత్రమే వీవీప్యాట్‌లో మన ఏ గుర్తుకు ఓటు వేశామో కనిపిస్తుంది. ఆ పేపరు దానికదే డబ్బాలో పడిపోతుంది. అందువల్ల మనం ఓటు వేసిన వెంటనే వీవీప్యాట్‌లో 7 సెకన్లులోపే చూసుకోవాలి.

అదుపు తప్పిన ఆటో ఒకరికి గాయాలు

విశాలాంధ్ర-అనంతసాగరం: మండలంలోని ఎగువపల్లి 565 జాతీయ రహదారిపై గురువారం బద్వేల్ నుండి ఎగువపల్లికి వస్తున్నా కూరగాయల ఆటో అదుపుతప్పి ప్రమాదం చోటుచేసుకుందని అటువైపు వెళ్తున్న పాదచారులు చూసి పోలీసుల సమాచారం ఇచ్చి ఆటోను బయటకి తీశారు ఆటో నడుపుతున్న వ్యక్తికి గాయాలయ్యాయి. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు పరిశీలించారు.

ఎమ్మెల్సీ చంద్రశేఖర్ రెడ్డి విమర్శకు రూప్‌కుమార్ ఘాటు సమాధానం

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : నెల్లూరు జిల్లా వైసిపి జిల్లా అధ్యక్షులు పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి పై తీవ్ర విమర్శలు చేసిన నెల్లూరు డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్..పార్టీ ఆవిర్భావంఅయినప్పుడు 2019 ఎన్నికల్లో నువ్వుఎక్కడఉన్నావు.పర్వత రెడ్డి ఏరోజైనా వైసీపీ జెండా మోసావా. వాస్తవాలు కొంచెం తెలుసుకొని మాట్లాడితే బాగుంటుంది చంద్రశేఖర్ రెడ్డి.విమర్శలు పద్ధతిగా చేయకుంటే పెద్ద ముసుగు తొలగిస్తామన్నారు. నీకు ఎవరో స్క్రిప్ట్ రాసిస్తే దాన్ని తీసుకొచ్చి స్క్రీన్ మీద పిల్లలకు పాఠాలు చెప్పినట్టుగా ప్రజెంట్ చేస్తే ఎలాగా కార్పొరేషన్ గురించి నీకు ఏమి తెలుసు అని మాట్లాడుతున్నావన్నారు. కార్పొరేషన్ ఏర్పడిన నాటి నుండి కార్పొరేటర్ గా నేడు డిప్యూటీ మేయర్ గా నేను అక్కడే ఉన్నాను వాస్తవాలు ఏందో నాకు తెలుసన్నారు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ 564 కోట్ల అయితే 800 కోట్లని చెప్పావు. మాజీమంత్రి నారాయణపై విమర్శలు చేయడమా,అరగంటసేపు ప్రెస్ మీట్ లో ఉపన్యాసం చెప్పావు అనిల్ కుమార్ యాదవ్ పేరు ఒక్కసారి అన్న చెప్పావా?ఎమ్మెల్సీగా జిల్లా అధ్యక్షుడిగావచ్చేసి జిల్లా అంతా నాదే అనుకుంటున్నాడు ఇది మంచి పద్ధతి కాదన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు తహసీన్ ఇంతియాజ్, అస్మా మైనుద్దీన్, దేవరకొండ సుజాత అశోక్, గోగుల నాగరాజు, నెల్లూరు జిల్లా టీడీపీ సీనియర్ నాయకులు దార్ల వెంకటేశ్వర్లు, కలికి శ్రీధర్ రెడ్డి, నిశ్చల్ కుమార్ రెడ్డి, అల్లంపాటి జనార్దన్ రెడ్డితదితరులుపాల్గొన్నారు.

వనజాక్షి హత్య కేసులో ముద్దాయి, ఆమె భర్త శివకృష్ణ అరెస్ట్

విశాలాంధ్ర- కందుకూరు :కనిగిరి కందుకూరు పట్టణంలోని బ్యూటీ పార్లెల్ నడుపుతూ,గాయత్రి నగర్ లో నివాసం ఉంటున్న చిమట వనజాక్షి అను గృహిణి ఈ నెల 25 వ తేదీన తన భర్త శివకృష్ణ చేతిలో దారుణ హత్య కు గురైన సంగతి తెలిసిందే. అయితే ఈ హత్య చేసిన ముద్దాయి శివకృష్ణ ను గురువారం పట్టుకుని కస్టడీ లోకి తీసుకుని అరెస్ట్ చేసి రిమాండ్ కి తరలించమని..కందుకూరు సీఐ నఫీజ్ బాషా,ఎస్సై ఆనంద్ భాస్కర్ గురువారం మీడియా కు తెలిపారు.

చంద్రారెడ్డి వైసీపీనీ సమర్థిస్తున్నాడనే వార్తకు సిపిఎం ఖండన

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సిపిఎం నెల్లూరు నగర సీనియర్ నేత చంద్రారెడ్డి పై అసత్య ప్రచారాలను తీవ్రంగా ఖండిస్తున్నాం సిపిఎం నగర కార్యదర్శి కత్తిశ్రనివాసులు.సిపిఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో నగర కార్యదర్శి కత్తిశ్రీనివాసులుమాట్లాడుతూవామపక్షాలు,కాంగ్రెస్,ఆమ్ఆద్మీఇతరలౌకిక పార్టీలతో" ఇండియాఫోరమ్"గా రానున్న ఎన్నికల్లో సిపిఎం ప్రజలలోకి వెళుతుంది రానున్నఎన్నికల్లో అవకాశవాద రాజకీయాలకు ప్రజలుతగిన బుద్ధి చెప్పాలి. ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడే వామపక్షకూటమిని ఆదరించండి. దేశంలో మతవిద్వేషాలను రెచ్చగొడుతూ రాష్ట్రానికి తీరని ద్రోహం చేసిన బిజెపిని దానికివంతపాడుతున్న స్వార్థపూరిత వైసిపి, టిడిపి జనసేనలను ఓడించండి అని శ్రీనివాసులు అన్నారు సిపిఎంనాయకులు చంద్రారెడ్డి మాట్లాడుతూ వైసీపీ విధానాలను బలపరుస్తానని నేను చెప్పినట్టుగా నాపైచేసిన అసత్య ప్రచారాలను ఖండిస్తున్నాను.వ్యక్తిగత పరిచయంతో విజయ్ సాయి రెడ్డి కలుస్తానని మా ఇంటికి వస్తే కలిశాను. 50 సంవత్సరాలకు పై నుండి కమ్యూనిస్టు ఉద్యమంలో పనిచేస్తున్నాను. చివరి వరకు కమ్యూనిస్టు గానే కొనసాగుతానని చంద్రారెడ్డి తెలిపారు. ఈ సమా వేశంలో నగర నాయకులు నాగేశ్వరరావు మస్తాన్ బి తదితరులు పాల్గొన్నారు.

నీలకంఠేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట శంకుస్థాపనలో బుర్ర

విశాలాంధ్ర-గుడ్లూరు : స్థానిక గుడ్లూరులో ఉన్న అతి పురాతమైన శ్రీ గంగాసమేత నీలకంఠేశ్వర స్వామి విగ్రహ పునః ప్రతిష్ట శంకుస్థాపన మహోత్సవ కార్యక్రమం లో పాల్గొన కందుకూరు నియోజకవర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బుర్రా మధుసూదన్ యాదవ్ పాల్గొని పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం ఆలయ కమిటీతో బుర్ర మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ పురాతనమైన నిలకంటేశ్వర స్వామి ఆలయానికి మంచి చరిత్ర ఉందన్నారు. నూతన ఆలయాన్ని త్వరగాతిన పూర్తి చేయాలని, తన వంతు సహాయం ఎప్పుడు మీకు ఉంటదని హామీ ఇచ్చారు. ఆలయ కమిటీ బుర్ర మధుసూదన్ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమం లో ఎంపీపీ పులి రమేష్, గుడ్లూరు సర్పంచ్ పాలకుర్తి శంకర్, మాజీ జెడ్పిటిసి వెంకట రామిరెడ్డి ,గుడ్లూరు వైసిపి కన్వీనర్ కాపులూరి కృష్ణ, బిర్లా రమణయ్య, కాట్రగడ్డ వెంకట్రావు, మారబోయిన లక్ష్మయ్య, గొర్ల రమేష్, ఆలయ కమిటీ, మండలం వైస్సార్సీపీ నాయుకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

సర్వేయర్ కుటుంబానికి మేకపాటి పరామర్శ

విశాలాంధ్ర- అనంతసాగరం : మండలంలోని కొత్తపల్లి పంచాయితీ వెంక రెడ్డి పల్లి సచివాలయం సర్వేయర్ విష్ణువర్ధన్ ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందాడు. గురువారం అతని నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే మేకపాటి అతని కుటుంబసభ్యులకు మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వపరంగా వారి కుటుంబానికి రావాల్సిన ఆర్థిక సహాయం త్వరగా అందేలా చూస్తామని సంతాపం వ్యక్తం చేస్తూ వారి కుటుంబానికి భరోసా కల్పించారు.

రూరల్ తెలుగుదేశం,జనసేన పార్టీలకు బిగ్ షాక్

విశాలాంధ్ర-నెల్లూరు : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఆ పార్టీ నాయకులు కార్యకర్తలు ఝలక్ ఇచ్చారు. ఈ మేరకు గురువారం 31వ డివిజన్లోని టైలర్స్ కాలనీ చెందిన 50 మంది టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు ఆయా పార్టీలను వీడి నెల్లూరు రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి సమక్షంలో వైఎస్ఆర్సీపీలో చేరారు. 31వ డివిజన్ ఇన్చార్జిలు చెన్నారెడ్డి నవీన్ కుమార్, అయిరెడ్డి, టీవీయస్ కమల్, బోయిల్ల ఆదిరెడ్డి, నాయకులు వీరపరెడ్డి నారాయణరెడ్డి తదితరుల ఆధ్వర్యంలో టైలర్స్ కాలనీకి చెందిన ఖాజా, మున్నా, నాయబ్, పండు తదితరుల తోపాటు వారి మిత్రబృందం స్వచ్ఛందంగా రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి గారి సమక్షంలో వైయస్ఆర్సీపీలో చేరారు. వైసీపీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి సాదరంగా వైస్సార్సీపీలోకి రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి ఆహ్వానించారు. తెలుగుదేశం,జనసేన పార్టీలను వీడి సంక్షేమం, అభివృద్ధికి ఆకర్షితులై స్వచ్ఛందంగా పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికి అన్ని విధాల అండగా ఉంటానని రూరల్ వైస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు అక్కి చంద్ర రెడ్డి, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చేసిన మంచిని ప్రజలకు చెప్పండి

విశాలాంధ్ర - ఉలవపాడు :ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని చాకిచర్ల ,పెద్దపట్టపుపాలెం,రామాయపట్నం లో వైసీపీ అభ్యర్థి బుర్రా మధుసూధన్ యాదవ్ పర్యటించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలకు చేసిన మంచి వల్ల ప్రజలు అందరూ ఆయన వెంట ఉన్నారు. కాబట్టి ఆయన చేసిన మంచిని ప్రజలకు చెప్పండి అని కార్యకర్తలు కు పిలుపునిచ్చారు. తద్వారా కందుకూరు నియోజక వర్గంలో మరోసారి వైసీపీ విజయ ఎగరవేయాలని దాని కొరకు అందరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట పలమాల రామకోటయ్య,సన్నెబొయిన మాధవ, తోట రమేష్, తోట మల్లికార్జున, రవణయ్య,అశోక్ రెడ్డి,జయరాం,జమ్మూ మాధవ,లేళ్ల పల్లి చంద్ర శేఖర్ కో అప్సన్ ఖాదర్ బాషా,వెలిచర్ల చంద్రశేఖర్ ,సయ్యద్ ఫజులు, వెలిచర్ల ధనకోటి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు పొగాకు దగ్ధం

విశాలాంధ్ర-కొండాపురం : మండలంలోని తూర్పు జంగాల పల్లి గ్రామానికి చెందిన తడకలూరు బాలకోటయ్య, తడకలూరి తిరుపాలు, ముత్యాల శ్రీధర్ ఆదిమూర్తి పురంలో ఉన్న మూడు బార్నిలు ప్రమాదవశాత్తు ఒక దానికి ఒకటి అంటుకొని దగ్ధమై నట్లు రైతులు తెలిపారు. వింజమూరు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో ఫైర్ ఇంజన్ తక్కువ నీరు తీసుకొని రావడంతో మంటలను అదుపు చేయలేకపోయదని వారు వాపోతున్నారు సుమారు 10 లక్షల ఆస్తి నష్టం జరిగిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

చిన్నతనం నుండే సమాజం పట్ల బాధ్యతను నేర్పాలి

విశాలాంధ్ర-నెల్లూరు టౌన్ : కమ్యూనిటీ పారామెడిక్స్ అండ్ ప్రైమరీ హెల్త్ కేర్ ప్రొవైడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్, రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ సంయుక్త ఆధ్వర్యంలో సాత్వికశ్రీ 10వ పుట్టిన రోజును పురస్కరించుకొని పాప తల్లిదండ్రులు సురేష్, మౌనిక ఆర్థిక సహాయంతో కొత్తూరులోని నెహ్రూ భారతివృద్ధుల ఆశ్రమంలో గురువారం, ఆశ్రమంలోని వృద్ధులకు రెండు నెలలకు సరిపడా నిత్యావసరసరుకులు ఇవ్వడం జరిగినది. ఈ సందర్భంగా పీహెచ్‌పీ జిల్లాఉపాధ్యక్షులు అనుముల జయప్రకాష్ మాట్లాడుతూ పిల్లలకు చదువు అవసరం. కానీ అంతకంటే అవసరం సామాజిక స్పృహ, సాటి మనిషి పట్ల జాలి, దయ, ప్రేమ ఇంకా ఎంతో ముఖ్యమని, తల్లిదండ్రులు పిల్లలకు వాటిని కూడా చిన్నతనం నుంచే నేర్పించాలని, ఆవిధంగా నేర్చుకున్న పిల్లలు పెద్దవారైనా కూడా అదే బాటలో నడుస్తారని అన్నారు. భారతీయసంస్కృతిలో వృద్ధాశ్రమాలు లేవని,నేడు ప్రతి పట్టణంలో దాదాపు పదివరకువృద్ధులఆశ్రమాలుదర్శనమిస్తున్నాయని,దానికి కారణం పిల్లలు కాదని, తల్లిదండ్రుల పెంపకం అని ఆయన అన్నారు. కావున పిల్లలకు చిన్నతనం నుండే సమాజం పట్ల బాధ్యతను నేర్పిస్తే వారు తమ తల్లిదండ్రుల పట్ల కూడా అదే బాధ్యతతో మెలుగుతారన్నారు. ఈ కార్యక్రమంలో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్ రసూల్, సి.పి అండ్ పీ.హెచ్. పీ.డబ్ల్యు.ఎ అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, ప్రధాన కార్యదర్శి గోరంట్ల శేషయ్య, ఎస్సీ, ఎస్టీ బీసీ, మైనారిటీస్, యునైటెడ్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు కుడుములు సుబ్బారావు, విశ్రాంత ఏఎస్ఐ మహబూబ్ బాషా, రెహమాన్, ప్రభావతి, రాజేష్ పాల్గొన్నారు.

" జయహో బిసి" లో వెంకటగిరి టిడిపి ఇంచార్జీ కురుగొండ్ల

విశాలాంధ్ర-రాపూరు:మండలంలోని చెర్లోపల్లి గ్రామంలో నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన బాబు షూరిటీ - భవిష్యత్తు కు గ్యారెంటీ, శంఖారావం, రాపూరు మండల టిడిపి అధ్యక్షులు అధ్వర్యంలో ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక నాయకులు శ్రీధర్ రెడ్డి ఏర్పాటుతో కార్యకర్తలు కలిసి ప్రతి ఇంటి ఇంటికి తిరుగుతూ బా బు షూరిటీ - భవిష్యత్తుకు గ్యారెంటీ, సూపర్ సిక్స్ పథకాలు కరపత్ర ముల రూపంలో ప్రజలకు అందజేస్తూ, ప్రజల సమస్యలను తెలుసు కున్నారు. అనంతరం జరిగిన సభలో రాపూరు మైనార్టీ నాయ కులు షేక్ గౌస్ ఆధ్వర్యంలో సుమారు 25 కుటుంబాలకు చెందిన వైసిపి కార్యకర్తలు టీడీపీలో చేరారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను, చంద్రబాబు నాయుడు అధికా రంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి సంక్షేమాల గురించి, క్లస్టర్ బిసి సదస్సు కార్యక్రమంలో వారికి వివ రిస్తూ ఎన్నికల ప్రచారంలో పార్లమెంట్ బిసి సెల్ అధ్యక్షుడు సదాశివంతో కలిసి వెంకటగిరి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు, ఇంచార్జి కురు గొండ్ల రామకృష్ణ, ఈ కార్యక్రమంలో మం డల అధ్యక్షుడు దందొలు వేంకటేశ్వరరెడ్డి, యూనిట్ ఇంచార్జీలు, బూత్ ఇంఛార్జీలు, రాష్ట్ర, తిరుపతి పార్లమెంట్, అనుబంధ విభాగ కమిటీ, రాపూరు పట్టణ అధ్యక్షులు ఏదోటి కోటి నాయుడు, మండల కమిటీ, అను బంధ విభాగ కమిటీ, స్థానిక వార్డ్ కమిటీ నాయకులు, పట్టణ యువ త,ఐటిడిపి,టిఎన్ ఎస్ఎఫ్ నాయకులు, జనసేన పట్టణ నాయకులు, మహిళ నాయ కురాళ్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అదాని వరల్డ్ స్కూల్‌కు ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ పురస్కారం

విశాలాంధ్ర-ముత్తుకూరు : కృష్ణపట్నం లోని అదానీ వరల్డ్ స్కూల్ ప్రతిష్టాత్మక ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ 2023-24 పురస్కారానికి ఎంపికయ్యింది అని పాఠశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ సిరియాల తెలియజేశారు. తమ పాఠశాలలో చేపట్టిన పాఠ్యంశాల భోధనా విధానానికి, మరియు విద్యార్థి పై వ్యక్తిగత శ్రద్ధ, అత్యున్నత మౌళిక సదుపాయాలు అలాగే ఆటలపోటీలలో తిరుగులేని విజయాలను సొంతం చేసుకొవడం మొదలగు విషయాలనూ దృష్టిలో పెట్టుకొని ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఆన్‌లైన్ మీడియాలో భాగమైన అంతర్గత జ్యూరీ మరియు ప్యానెల్ సభ్యులూ 2023-24 సంవత్సరానికి గాను అదానీ వరల్డ్ స్కూల్ ను ఈ అవార్డు కి ఎంపిక చేసినట్లు ప్రిన్సిపాల్ తెలియచేశారు . మార్చి 28వ తేదీన న్యూఢిల్లీలోని ది లలిత్‌లో జరిగిన కార్యక్రమంలో ఈ అవార్డు అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు అకుంఠిత దీక్ష, నిరంతర కృషి, పట్టుదల వుంటే ఏదైనా సాధ్యమేనని, విద్యార్థుల క్రమశిక్షణ మరియు వినయ విధేయతల విద్యా బోధనే తమ లక్ష్యమని చెప్పారు. ఉపాధ్యాయుల సహాయసహకారాలు, మేనేజ్మెంట్ తోడ్పాటుతో ఈ ప్రతిష్టాత్మకమైన అవార్డును సొంతం చేసుకోగలి గామని, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తును అందించడం, అత్యున్నత పౌరులుగా తీర్చి దిద్దిడమే తమ లక్ష్యమని ఈ విషయంలో తాము రాజీ పడ బోమని తెలియ చేశారు. 20 23లో ఎడ్యుకేషన్ టుడే నిర్వ హించిన సర్వేలో నెల్లూరు జిల్లా లోని సిబియస్ స్కూల్స్‌లో అదా నీ వరల్డ్ స్కూల్ మొదటి స్థానం లో నిలవగా, సైనిక్ స్కూల్ సొసైటీ డిసెంబరులో విడుదల చేసిన రాంకింగ్స్‌లో కొత్తగా ఏర్పరచిన 19 సైనిక్ స్కూల్స్‌లో అదానీ వరల్డ్(సైనిక్)స్కూల్ రెండవ స్థానంలో నిలిచిన విషయం మనకు తెలిసిందే. ఇపుడు ఇండియన్ ఎడ్యుకేషన్ వారి సర్వేలో ఎమర్జింగ్ స్కూల్ ఆఫ్ ది ఇయర్ గా నిలిచినందుకు గాను పలువురు స్కూల్ యాజమాన్యానికి, ఉపాధ్యాయ బృందానికి, విద్యార్థులకు, తల్లిదండ్రులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

జై భారత్ నేషనల్ పార్టీ కోఆర్డినేటర్‌గా శివకుమార్

విశాలాంధ్ర - కందుకూరు రూరల్ : కందుకూరు, జేడీ లక్ష్మీ నారాయణ నూతనంగా స్థాపించిన జై భారత్ నేషనల్ పార్టీ కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్‌గా కందుకూరు పట్టణానికి చెందిన శివ కుమార్ పొడపాటి(చక్రి)ని గురువారం విశాఖపట్నం జై భారత్ నేషనల్ పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షులు జేడీ లక్ష్మీనారాయణ మీదగా నియామకపత్రం అందజేశారు.ఈ సందర్భంగాజేడీ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాజకీయాలలో మార్పు తీసుకురావడానికి జై భారత్ నేషనల్ పార్టీ పుట్టింది అని అన్నారు. జై భారత్ నేషనల్ పార్టీ ముఖ్యంగా యువతరానికి పెద్ద ఎత్తున వాళ్లకి స్థానం ఇస్తూ, యువతరాన్ని రాజకీయాలలో, రాష్ట్ర అభివృద్ధి లో వారి పాత్రను పోషించడానికి జై భారత్ నేషనల్ పార్టీ ప్రోత్సాహం ఇస్తుందని తెలిపారు.ఇందులో భాగంగా శివ కుమార్ పొడపాటి(చక్రి) ని కందుకూరు నియోజకవర్గ కోఆర్డినేటర్గా ఈరోజు నియమించడం జరిగింది. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ జై భారత్ నేషనల్ పార్టీని, పార్టీ ఆశయాలని కందుకూరు నియోజకవర్గంలోని ప్రజలలోకి తీసుకొని వెళ్లి పార్టీ ఆశయ సాధనకు కృషి చేస్తానని ఉన్నారు.నేటి రాజకీయాల్లో మార్పు తీసుకుని రావడానికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని శివకుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కందుకూరు యువత తొట్టెంపూడి పృథ్వి, బెల్లం మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

సాయుధ బలగాల ఎన్నికల కవాతు

విశాలాంధ్ర-ఉలవపాడు :సార్వత్రిక ఎన్నికల నేపధ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలలో భాగంగా మండల కేంద్రమైన ఉలవపాడు, కరేడు ప్రాంతంలో ఉలవపాడు సబ్ ఇన్స్పెక్టర్ బాజి రెడ్డి ఆధ్వర్యంలో సాయుధ బలగాలతో కవాతు నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలన్నారు.ఎన్నికల వేల ఉన్న కోడ్ నియమాలను పాటించాలని అలా కాకుండా కోడ్ నిబంధనలు ఉల్లంఘన చేసినా లా అండ్ ఆర్డర్ కు విఘాతం కలిగించినా చట్టవ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించిన చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.అదే విధంగా మండల పరిధిలో ప్రత్యేక చెక్ పోస్ట్ లు కూడా ఏర్పాటు చేసి ఉన్నాయి అని తెలిపారు .అదేవిధంగా ఎన్నికలు ను ఆరోగ్య పూరితమైన వాతావరణం లో జరిగేందుకు అందరూ సహకరించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఉలవపాడు స్టేషన్ సిబ్బంది శ్రీను, సాయుధ బలగాల సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ ఎంపీ మేకపాటిని కలిసిన విజయసాయిరెడ్డి

విశాలాంధ్ర -నెల్లూరు : మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి లో మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డిని నెల్లూరు పార్లమెంటు అభ్యర్థి విజయసాయిరెడ్డి గురువారం కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిని ఆప్యాయంగా పలకరించి శాలువాతో సన్మానించారు. అనంతరం ఆత్మకూరు ఉదయగిరి నియోజవర్గాలలో వచ్చి ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలను కొద్దిసేపు చర్చించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ మేకపాటి రాజమోహన్ రెడ్డి విజయసాయి రెడ్డి దృష్టికి కొన్ని సమస్యలు తీసుకెళ్లగా వాటి పరిష్కారానికి సీఎం జగన్ రెడ్డి ప్రత్యేకత తీసుకుంటున్నా రంటూ విజయసాయిరెడ్డి తెలిపారు.జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతమైన ఉదయగిరి, ఆత్మకూరు నియోజకవర్గం లోని మర్రిపాడు మండలం నీటి సదుపాయం లేక ఇక్కడ ప్రజలు పట్టణాలకు వలస పోతున్నారని త్వరలోనే హై లెవెల్ కెనాల్ పూర్తి చేసి మర్రిపాడు మండలనికి సాగు, తాగునీరు అందించుటకు కృషి చేయాలంటూ అలాగే ఉదయగిరికి వెలుగొండ ద్వారా బీడు భూములను తాగు భూములుగా మార్చాలని ఈ సమావేశంలో చర్చించారు. సమావేశం అనంతరం ఎన్నికల ప్రచారంలో భాగంగా విజయసాయి రెడ్డి సీతారామపురం బయలుదేరి వెళ్లారు.

సరిహద్దు చెక్ పోస్ట్ తనఖీల్లో రూ.2,20,000 నగదు స్వాధీనం

విశాలాంధ్ర -నెల్లూరు: మర్రిపాడు మండలంలోని నెల్లూరు - కడప సరిహద్దు ప్రాంతంలో రాబోవు జనరల్ ఎలక్షన్ నిమిత్తం ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ వద్ద మర్రిపాడు ఎస్ఐ విశ్వనాథరెడ్డి బుధవారం రాత్రి వాహనాలను తనకీ చేస్తుండగా ఓ వ్యక్తి నుండి నగదును స్వాధీనం చేసుకున్నట్టు ఎస్ఐ ఓ ప్రకటనలో తెలియజేసారు. వివరాలులోకి వెళితే పొట్టేళ్ల లోడుతో బద్వేలు వైపు నుండి ప్రకాశం జిల్లా చీమకుర్తి మండలం అగ్రహారంకు వెళ్తున్న 4238 నెంబర్ గల వాహనాన్ని తనకీ చేయగా పొట్టేళ్ల యజమాని యానం నాగరాజు అనే వ్యక్తి వద్ద ఉన్న 2,లక్షల20,000 వేల రూపాయలు నగదు ఎటువంటి ఆధార పత్రాలు/ బిల్లులు లేకుండా ఉన్నందున విచారించి ఎన్నికల నిబంధన విరుద్ధ మైనందున స్వాధీన పరుచుకున్నట్లు ఎస్ఐ విశ్వనాథరెడ్డి తెలిపారు.

శాసనసభ్యుడిగా సర్వేపల్లిని వదలలేదు

విశాలాంధ్ర-ముత్తుకూరు : కరోనా కష్ట కాలంలో శాసనసభ్యుడిగా ఉన్న నేను నియోజకవర్గ ప్రజలను ఏనాడు విడిచి పోలేదని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, ఫుడ్ ప్రాసెసింగ్, సహకార శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి తెలిపారు. గురువారం ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని మండలంలోని మల్లూరు, దువ్వూరు వారి పాలెం, వల్లూరు పంచాయతీలో నిర్వహించారు. కరోనా కష్టకాలంలో కరోనా కష్టకాలంలో సర్వేపల్లి నియోజకవర్గంలో అంత పోరాటం మూడు కోట్ల రూపాయలతో బియ్యం, వంట సామాగ్రి పంపిణీ చేయడం జరిగింది అన్నారు. నాన్ ఫిషర్ మెన్ ప్యాకేజీని ఇప్పించడం జరిగిందన్నారు. సీఎంతో చర్చించి జిల్లాలోని సర్వేపల్లి నియోజకవర్గంలో ఉండేలా చర్యలు తీసుకున్నాను అన్నారు. సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి ముసలి కన్నీరు కారుస్తున్నారని ఈ పర్యాయం తనకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసిన వ్యక్తిని గుర్తించి ఓట్లు వేయాలని సోమిరెడ్డి పోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి ఎంపీపీ గంగవరం సుగుణ సర్పంచులు మాచిరెడ్డి రాజారెడ్డి, దువ్వూరు విజయకుమార్ రెడ్డి, అన్నా బత్తిన కృష్ణవేణి, పర్ల కొండ ప్రతాప్, నాయకులు రంగనాథ్, మాజిరెడ్డి శేఖర్ రెడ్డి, దువ్వూరు హేమంత్ రెడ్డి, దువ్వూరు హరిప్రసాద్ రెడ్డి , దువ్వూరు చంద్రశేఖర్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, మారు సుధాకర్ రెడ్డి, ఆలపాక సీనయ్య పాల్గొన్నారు.

టిడిపిలో చేరిన కృష్ణపట్నం వైసీపీ నేతలు

విశాలాంధ్ర-ముత్తుకూరు : కృష్ణపట్నం పంచాయతీలో ద్వితీయ శ్రేణి నాయకులు గురువారం అల్లిపురంలోని సోమిరెడ్డి నివాసంలో టిడిపిలో చేరారు. కృష్ణపట్నంలోని శ్రీమనుమ సిద్దేశ్వర, వేణుగోపాల స్వామి ఆలయ చైర్మన్ పెద్దపాలెం సుబ్బయ్య, ఆలయ కమిటీ సభ్యులు పసుపులేటి గోవిందయ్య, వాకాటి చెంగయ్య, ద్వితీయ నాయకుడు మామిడాల శ్రీనివాసులు, కట్ట గోపి తమ అనుచరులతో కలిసి సోమిరెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక ప్రథమ శ్రేణి నాయకుడు చేస్తున్న అక్రమాలను తాము ప్రశ్నించడం జరిగిందన్నారు. అలాగే తాను చేస్తున్న అక్రమాలను కూడా తాము అధిష్టానం దృష్టికి తీసుకెళ్లిన ప్రయోజనం లేకుండా పోయిందని అందువల్లే గ్రామ శ్రేయస్సు కోసం తాము పార్టీని వీడాల్సిన పరిస్థితి ఏర్పడిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల పార్టీ అధ్యక్షులు తల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, నాయకులు ఏకొల్లు కోదండ రామయ్య, రాగాల శివకృష్ణ, వెంకటాద్రి, బిజెపి నాయకులు శివతదితరులు పాల్గొన్నారు.

సర్వేపల్లి వైసీపీలోకి పెరిగిన వలసలు

విశాలాంధ్ర బ్యూరో నెల్లూరు : సర్వేపల్లి నియోజకవర్గం, పొదలకూరు మండల తెలుగుదేశం పార్టీకి చెందిన బీసీ నాయకుడు ఆనెం మస్తానయ్యతో కలిసి మంత్రి కాకాణి సమక్షంలో తెలుగుదేశం పార్టీని వీడి వైయస్సార్ కాం గ్రెస్ పార్టీలో చేరిన 20 కుటుంబాలు సోమిరెడ్డి ప్రవర్తనతో విసిగి వేసారిన తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ క్యూకడుతున్నారు. సొంత తెలుగుదేశం పార్టీ నాయకులు సర్వేపల్లిలో సోమిరెడ్డికి మరోసారి ఓటమి ఖరారు అయిందని చర్చిం చుకుంటున్న ప్రజలుసర్వేపల్లి నియోజకవర్గంలో సోమి రెడ్డి పరిస్థితి రోజురోజుకీ దిగజారి పోవడంతో తెలుగుదేశం పార్టీ పరిస్థితి అగమ్యగోచరంగా మారిందని వైసిపి నాయకులు అభిప్రాయ పడుతున్నారు.